

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# శ్రీరామ రామ రామేతి.. రమే రామే మనోరమే - సహస్రనామ తత్తుల్యం శ్రీరామ నామ వరాననే



**నెల్లూరురూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** శ్రీరామ మార్గంధర్మమార్గమని, ఆయన మార్గంలో నడిచినవారికి శ్రీరాముడి ఆశీసులు ఎల్లవేళలా ఉంటాయని నెల్లూరుపార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ రామనవమి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాముడు ధైర్యానికి, నిజాయితీకి, శాంతికి ప్రతీకఅని, ఎటువంటి విపత్కర పరిస్థితులలో అయినా సత్యానిష్ఠలతో జీవించాలన్న శ్రీరామలవారి సుగుణాలునేటి సమాజానికి ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీరాముడి కృప ప్రతిఇంట ఆనందంతో నింపాలని, అన్నిశుభాలు కలగాలనికోరారు. రాముడి ఆశీస్సులతో అందరిజీవితంలో శాంతి, ఆరోగ్యం, ధనసమృద్ధి వెల్లివిరి యాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధితో ప్రాణభిక్ష



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** అంతంత మాత్రం ఆర్థిక పరిస్థితి. హార్ట్‌బైపాస్ సర్జరీ చేయించు కోకపోతే ప్రాణానికి ముప్పన్నారు. డాక్టర్లుదిక్కుతోచని పరిస్థితిలో కోవూరు ఎమ్మెల్యేని ఆశ్రయించింది. బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి చెందిన జొన్నలగడ్డసునీతమ్మ మానవతా దృక్పధంతో స్పందించిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. జొన్నలగడ్డ సునీతమ్మ వైద్య నివేదిక పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు జొన్నలగడ్డ సునీతమ్మకు అత్యవసర వైద్య చికిత్సకై 4 లక్షల 50 వేల ఆర్థిక సహాయం మంజూరు చేశారు. నెల్లూరు నగరం మాగుంటలే అవుట్‌లోని విపిఆర్ నివాసాల్లో ఎమ్మెల్యే, జొన్నలగడ్డ సునీతమ్మకు 4లక్షల 50వేల ముఖ్యంమంత్రి సహాయచెక్కు అంద`చేశారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శని వారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాం గణంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను సాంఘీక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడి బడుగు బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఎందరో మహనీయులు ఎన్నో అవమానాలు, ఇబ్బందులను అధిగమించి ఉన్నతస్థానాల్లో అందరికి ఆదర్శంగా నిలిచారని, దేశం కోసం త్యాగాలు చేశారని, వీరిని ఆదర్శంగా తీసుకుని ఎన్ని కష్టాలెదురైనా బాగా చదువుకుని తమ హక్కులు సాధించుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచిం చారు. జిల్లాలో సుమారు 30శాతం ఎస్సీ, ఎస్టీల జనాభా వున్నారని, వీరి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివ రించారు. సుమారు పదివేల మంది గిరిజనులు ఆధార్ కార్డులు లేకుండా వున్నారని, వీరందరికి ఆధార్ కార్డులు ఇప్పించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మరో ఆరునెలల్లోగా ఆధార్‌కార్డులు ఇప్పించాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు కలెక్టర్‌చెప్పారు. ఈ విష యమై పలు సంఘాల నాయకులు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఎస్సీ, ఎస్టీల్లో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నన్సీల నివారణకు, అక్షరాస్యత పెంపొందించుకునేందుకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బాబు జగ్జీవన్‌రాం, జ్యోతి రావుపూలే, అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి జిల్లా యంత్రాగానికి సహకారం అందించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ మహనీయులు చరిత్ర తెలుసుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో చరిత్రలో తమకు ఒక ప్రత్యేకస్థానం సాధించాలనే పట్టుదల, కార్యదక్షత విద్యార్థులు అలవరచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేవలం చదువు, ఉద్యోగాలు మాత్రమే కాకుండా ప్రతిఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా రాణించాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని పలు సంఘాల నాయకులను కోరారు. ఈ చట్టం ఎటువంటి రక్షణ కల్పిస్తుందో వివరించాలన్నారు. తొలుతు పలు సంఘాల నాయకులు జగ్జీవన్ రాం జీవిత విశేషాలు, రాజకీయంగా ఆయన ఎదిగిన తీరు, దేశానికి, బడుగు బలహీనవర్గాలకు ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసులు, విద్యార్థినిలు, పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి జగ్జీవన్‌రామ్



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దు్ల్ అజీజ్ మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనంపై పోరాడి అందరికి సామనత్వం తెచ్చిన గొప్ప వ్యక్తి బాబుజగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. మాహాత్మాగాంధీని స్పూర్తిగా తీసుకొని స్వాతంత్ర్యం కోసం పోరాడి క్విట్ ఇండియా మూమెంట్ సమయంలో జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. 40 ఏళ్లు సుదీర్ఘంగా ఎంపీగా పని చేశారని అనేక శాఖలకు కేంద్ర మంత్రిగా వ్యవహారించారని తెలిపారు. ఆయన నాయకత్వంలో ఇండో పాక్ యుద్ధాన్ని గెలిచామని దళితుల కోసం అణగారిన వర్గాల కోసం ప్రత్యేక పార్టీని స్థాపించారని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని చంద్రబాబు హయాంలో ఆయన జన్మదినాన్ని సెలవుదినంగా ప్రకటించి అమరావతిలో 10 ఎకరాల స్థలంలో ఆయన స్మృతి వనాన్ని నిర్మించదలిచారని అన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి పోరాడిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. ఆయన రోజుకు 500 మందికి భోజనం పెట్టే వారని అన్నారు. ఆనాటి రాజకీయాల వలన ఒక దళితుడు ప్రధాని అయ్యే అవకాశం కోల్పోయారని, ఆయన ఎన్నికల కోసం వాల్‌పోస్టర్లు అతికించి తిరిగిన రోజులు ఇంకా గుర్తున్నాయని అన్నారు. ఆయన కుమార్తె మీరా కుమారి లోక్‌సభ తొలి స్పీకర్‌గా అద్భుతంగా పని చేశారని , అటువంటి గొప్ప కుటుంబాన్ని స్మరించుకోవడం మన అదృష్టం అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, కాకి ప్రసాద్, మాతంగి కృష్ణ, కువ్వారపు బాలాజీ, మీదూరి ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చి పట్టణం అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అగిపోయివున్న అబివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కున్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 5,6,7 వార్డులలో త్రాగునీటి సౌకర్యాలు, రోడ్లు, డ్రైన్లు పరిశీలించారు. ప్రజల వద్ద నుండి సమస్యలపైన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు తాగునీటి ఎద్దడి వున్న 02 ,10 ,11,12,13 వార్డులలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఎంపి లాడ్స్ ద్వారా 12 లక్షలా 50 వేలు వెచ్చించి 5 బోర్‌వెల్స్ మంజూరు చేయించినట్లు తెలిపారు. 5,6, వార్డులలో ప్రజావాసరాలను దృష్టిలో పెట్టుకొని 7 లక్షలు ఎంపి లాడ్స్ ద్వారా గుడిపల్లి కాలువపై కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఖాజనగర్‌లో ప్రధాన సమస్య గుడిపల్లి కాలువ అని కాలువ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. 6 వార్డులో ప్రజల అభ్యర్ధన మేరకు రేషన్ షాపు మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు. 7 వ వార్డులో ఉర్దూ స్కూల్ వెనుక వైపు కొత్త సిసిరోడ్డు వేసేందుకు ఎస్టిమేట్లు తయారు చేయాలిసందిగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఖాజానగలో డ్రైనేజి కాలువలో పక్కనే వాటర్‌పైప్ లైన్ వున్న కారణంగా కలుషిత నీళ్ళు త్రాగునీటి పైప్ లైన్‌లో కలుస్తున్నాయని తెలుపగా అతి త్వరలో కొత్త పైప్ లైన్ వేయించనున్నట్లు తెలిపారు. అలాగే 6 వవార్డులో సన్‌షైన్ హాస్పటల్ ప్రాంతలలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు డ్రైన్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్లసుప్రజా, కమీషనర్‌బాలకృష్ణా, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు రహమత్, తాళ్ళ వైష్ణవి, మండలపార్టీ అద్యక్షులు ఎం.శి శేషయ్య, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం, జిల్లా రైతు సంఘం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, బత్తల హరికృష్ణా, వింజం రామా నాయుడు, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, సూరా శ్రీనివా సులురెడ్డి., అందె ప్రత్యూషా, కత్తినాగ రాజు, కౌన్సిలర్ శ్రీదేవి, మైనార్టీనాయకురాలు ఫర్వీనా, మైనార్టీనాయ కులు షబ్బీర్, అక్తర్, సర్దార్, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, మైనార్టీ నాయకులు పఠాన్ మహ బూభాషా, కౌన్సిలర్ రాచూరుసత్యనారాయణ, తాళ్ళనరసింహస్వామి, కె.హరిరెడ్డి, షేక్.సుభహాన్ సచివాల సిబ్బంది, విఆర్‌ఒలు, నాయకులు పాల్గోన్నారు.

# 184.25 క్వింటాళ్ళ అక్రమ రేషన్ బియ్యాం పట్టివేత



**జలదంకి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** జలదంకి పంచాయతి పరిధిలోని ఎల్‌ఆర్ అగ్రహారం క్రాస్‌రోడ్ సమీపంలో వున్న గోకులకృష్ణ రైసమిల్లో అక్రమంగా నిల్వచేసివున్న 184.25క్వింటళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. జిల్లా జాయింట్‌కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ జులియబాయి, ఏయస్‌ఓ రవి, విఆర్‌ఓలు మాలకొండయ్య, గిరిల బృందం తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా బియ్యంను గుర్తించారు. 429బ్యాగ్లలో ఉంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు మిల్ యజమాని ఎన్ వెంకటేశ్వర్లను ప్రశ్నించగా సరైన సమాదానం లేకపోవడంతో సిక్స్ ఎ కేసు నమోదు చేసారు బియ్యాన్ని కావలి ఎంఎల్‌ఎస్ పాయింట్కు తరలించారు.

# బాబూ జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మానవతావాదం, ఆదర్శవాదం వంటి పలు సద్గుణాలు కలిగిన మహోన్నత వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్ జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అంటరానితనం పై ఉక్కుపాదం మోపి, దేశ ప్రజలను సంఘటితం చేసిన గొప్ప దార్శనికులని, ఎంతో మందికి మార్గదర్శకుడైన అజాత శత్రువుగా ఆయన్ను అభివర్ణించారు.






















## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఉదయం నగరంలోని వేదయపాలెంలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని, సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం వెలకట్టలేనిదని కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, పలు సంఘాల నాయకులు జన్ని రమణయ్య, బద్దెపూడి గిరి, బోనబోయిన ఆదిశేషయ్య, పందిటి సుబ్బయ్య, కుడుముల సుబ్బారావు, మాతంగి కృష్ణ, గుంటి కృష్ణయ్య, రవి రాఘవేంద్ర, ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తమ జీవితాన్నే త్యాగం చేశారన్నారు. కేంద్రంలో ఆయన అనేక పదవులు సమర్థవంతంగా నిర్వహించి దేశానికి గొప్ప పరిపాలన అందించారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా, డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే నాజర్ రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు,ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి,, ఏఎస్‌వో చంద్రశేఖర్,సర్వేయర్ రమేష్ యాదవ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ , సీనియర్ అసిస్టెంట్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ సుధా, గ్రామ రెవెన్యూ అధికారులు, ఉన్నారు.

## అప్సా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వై. నందకిషోర్




**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** నెల్లూరులో శనివారం జరిగిన అప్సా ఎన్నికల్లో కోవూరులోని న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనను జిల్లా అధ్యక్షుడు కర్తం ప్రతాప్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు చాట్ల నరసింహారావులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన అప్సా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయనను కోవూరు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం కూడా ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రశాంతమ్మ చొరవతోనే షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యకు పరిష్కారం లభించింది



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అసెంబ్లీలో షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై ప్రస్తావించిన కారణంగానే ముఖ్యమంత్రి స్పందించి 28 కోట్ల బకాయిలను చెల్లించేందుకు అంగీకరించారని, ఇందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నేతలు నారాయణ, ఎంవీ రమణయ్య, తదితరులు పేర్కొన్నారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో శనివారం షుగర్ ఫ్యాక్టరీ యునియన్ నాయకులు కలిసి ఎమ్మెల్యేను పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 ఏళ్లుగా తాము చేస్తున్న పోరాటం ఎమ్మెల్యే కృషితో ఫలించిందన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన 28 కోట్ల బకాయిలను చెల్లించేలా ప్రభుత్వాన్ని ప్రభావితం చేయడంలో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు కీలకపాత్ర పోషించారన్నారు. 13 ఏళ్లుగా దుర్భరమైన తమ జీవితాల్లో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వెలుగులు నింపారన్నారు. తమ గొంతుకై నిలిచి పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లింపుకు మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి కార్మిక కుటుంబాలు రుణపడి ఉంటాయన్నారు. ఇప్పటివరకు తాము మాటలతో మభ్యపెట్టే నాయకులను చూశామని, చెప్పిన మాటకు కట్టుబడ్డ నాయకురాలిని తొలిసారిగా చూస్తున్నామన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కార్మిక కుటుంబాల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

**– కోవూరును ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం**



కోవూరును రానున్న రోజుల్లో ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీ ప్రస్తుతం సహకారం కావడంతో తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్‌కు కట్టబెట్టాలని చూసిన షుగర్ ఫ్యాక్టరీకి చెందిన 124 ఎకరాల భూమిని ఏపీఐఐసీసీకి అప్పగించి ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఆమోదయోగ్యమైన పరిహారం ఇప్పించేలా తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు శివ, మస్తాన్, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు టి. అశోక్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు జగజ్జీవన్‌రామ్



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** దళితులకు అంబేద్కర్ రాజ్యాంగంలో హక్కులు కల్పిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి కృషి చేసిన వ్యక్తి దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ అని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి కొనియాడారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఆ మహనీయుని జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో జగజ్జీవన్ రామ్ అనేక కీలక మంత్రిత్వ శాఖలు చేపట్టి ప్రతి శాఖలోనూ ఆయన తన ప్రత్యేకత చాటుకున్నారన్నారు. రక్షణ శాఖ మంత్రిగా పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో మన దేశం గెలవడంలో కీలకపాత్ర పోషించారన్నారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసే సమయంలో హరిత విప్లవం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. మొట్టమొదటిగా ఆ మహనీయుని కాంస్య విగ్రహాన్ని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రామారావు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి ఆయనను గౌరవించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు జగజ్జీవన్‌రామ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మురళీకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, నరసింహ, గోపాల్, శ్రీహరి, వెంకటేశ్వర్లు, రమణయ్య, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మాజీ ఉప ప్రధానికి ఘన నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మాజీ ఉప ప్రధాని కేంద్రంలో వివిధ మంత్రిత్వ శాఖల్లో తనదైన ముద్ర వేసుకున్న మమనీయుడు బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి మాట్లాడుతూ దేశం కోసం త్యాగాలు చేసిన ఇటువంటి వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్, సిబ్బంది ఉన్నారు.

## నేటి తరానికి ఆదర్శం బాబు జగజ్జీవన్‌రావు



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** భారతదేశపు మొట్టమొదటి కార్మిక శాఖా మంత్రిగా రాజ్యాంగ రూపశిల్పిలో ఒకరిగా వ్యవసాయ మరియు రైల్వే శాఖా మంత్రిగా పలు సేవలందించిన దళిత బిడ్డ బాబు జగజ్జీవన రావు అని నెల్లూరు జిల్లా ఎస్‌సి,ఎస్‌టి మానిటరింగ్ కమీటి సభ్యురాలు బట్టా ప్రవల్లిక దళిత నాయకులు భీమతాటి వెంకటరమణయ్య బట్టాపాల్ విల్సన్ బుచ్చిరెడ్డిపాళెం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డున్ సునీల్,గరితోటి వెంకట్ పులివెందల మల్లికార్జునరావు కలపాటి కిషోర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోని బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన యొక్క గొప్పతనాన్ని కొనియాడి హాస్టల్ విద్యార్థులందరికి స్వీట్స్,చాకిలిట్లే, పంపిణి చేశారు.

## ఘనంగా జగజ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శాంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మహనీయులను నేటి యువత ఆదర్శకంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయులు పి. రంగారెడ్డి, రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీ

**– లక్షలు విలువ చేసే కోడిగుడ్లు ధ్వంసం**



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి శివాలయం సమీపంలో కరేడు నుంచి నెల్లూరుకు కోడిగుడ్లు లోడుతో వెళ్తున్న లారీ టైరు పంచర్ కావడంతో శనివారం వేకువ జామున హఠాత్తుగా ఆగింది. ఈ నేపథ్య ంలో అదే సమయంలో నెల్లూరు వైపు ప్రయాణిస్తున్న మరో లారీ ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో రెండు లారీల్లోని డ్రైవర్లు వెంకటేశ్వర్లు కోదండరామయ్యలు గాయపడ్డారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో తొలిగించేలా తగు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రెండు వాహనాలను రోడ్డు పక్కకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సంఘటనలో కోడిగుడ్లు ధ్వంసమై సుమారు రూ. 5 లక్షల మేర నష్టం వాటిల్లి ఉంటుందని డ్రైవర్ వాపోయాడు,. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు..

## మాజీ ఉప ప్రధానికి ఘన నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, ఆఫీస్ సబాం డెంట్‌లు సుబ్బారావు, రేవతి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కాలనీలలో తాగునీటి సౌకర్యం కల్పించండి



కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ప్రభుంత్వ కాలనీంలలో తాగునీటి సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే ప్రశాంంతి రెడ్డి అధికారులను ఆదరేశించారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజంకవర్గ పరిధి లోని గ్రామీణ నీటి సరఫరా అధికాంరులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 90 ప్రభుత్వ కాలంనీలు ఉంటే వాటిలో 55 కాలనీంలకు వాటర్ పైప్ లైన్స్ వేసినట్టు అధికారులు వివరించారు. మిగింలిన 40 కాలనీలలో వాటంర్ పైప్ లైన్ పనులు వివింధ దశలలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమెమ్మల్యే మాట్లాడుతూ హౌసింగ్ అధికాంంరులతో సమన్వయం చేసుకొని పని చేయాలని ంసూచించారు. మొత్తం 95 ప్రభుత్వ కాలనీలలో తాగునీటి సరఫరా చేసేలా త్వరతగతిన వాటర్ కనెక్షన్స్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వాటర్ పైప్ లైన్ పంనులు పూర్తి అయింవున్న 55 కాలనీలలో కూడా నాంణ్యతా ప్రమాణాలు పాటించలేందన్నారు. మిగిలిన 40 కాలనీలలో కూడా యుద్ధప్రాతిపదికన నీటి సరఫరా చేసేలా వాటర్ పైప్ లైన్ పనులు వేగవంతం చేయాంలన్నారు. తాగుంనీరు సరఫరా చేసే పైప్ లైన్ నిర్మాణ పనులలో నాణ్యతా పాటించాలని అధికాంరులకు సూచించారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కోవూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** : ధర్మం, న్యాయం, నిస్వార్థత అనే మానవీయ విలువలకు ప్రతీక అయిన శ్రీరాముల వారి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు కోవూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఈ సంద ర్భంగా ఆమె కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషం, శాంతి,సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మర్యాద పురు షోత్తముడైన రాములవారి జీవితం, కర్తవ్యదీక్ష, ఉన్నత ఆదర్శాలు సర్వమానవాళికి మార్గదర్శంకమని పేర్కొన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలో అయినా సత్యానిష్ఠలతో జీవించాలన్న శ్రీరావయిల వారి సుగుణాలు నేటి సమాజానికి ఆదర్శం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## రామావతారంలో స్వామివారు



**కోవూరు, ఏప్రిల 5 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వేంచేసి ఉన్న సీతాలక్ష్మ ణ హనుమత్ సమేత కోదండరామ స్వామి వారికి నవ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. శనివారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో పాలాభిషేకం, పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వా మివారు రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపులు సుసుబ్రహ్మ ణ్యం, కాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు నరసిం హారావు, వెంకటేశ్వర్లు, సురేష్‌లు వ్యవహరించారు. మహిళలచే సామూహిక విష్ణుసహస్ర నామార్చన, పల్లకి సేవ, వాసవి కోలాట బృందం వారిచే చేపట్టిన కోలాటాలు అందరినీ అలరింపజేశాయి. ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు సీహెచ్ వెంకటసుబ్బయ్య, కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి రమేష్‌బాబు, భక్తులు ఉన్నారు.

## దేశానికి ఎనలేని సేవలందించిన సామాజిక యోధుడు జగ్జీవన్‌రామ్ : ఎమ్మెల్యే





**కావలి, ఏప్రిల్05 ప్రభాతవార్త** దేశానికి ఎనలేని సేవలందించిన సామాజిక యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి కొనియాడారు. శనివారం జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరిం చుకుని కావలి ముసునూ రులోని టిడిపి పార్టీ కార్యాలయంలో, మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డులోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహంవద్ద ఎమ్మెల్యే దగుమాటి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యవాది, అంటరానితనాన్ని రూపుమాపాలని, అణగారిన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా సమానహక్కులు కల్పించాలని కృషిచేశారన్నారు. తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావులు డాక్టర్ జగ్జీవన్‌రామ్ అన్నారు. దాదాపు 40 సంవత్సరాలపాటు కేంద్రమంత్రిగా, ఉపప్రధానిగా, వివిధ కమిటీల ఛైర్మన్‌గా దేశానికి సేవలందించారన్నారు. 1906లో జన్మించిన ఆయన స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించారన్నారు. 1930లో అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. 1935లో డిప్రెస్డ్ క్లాసెస్ సమస్యను దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారన్నారు. ఆయన పోరాటంవల్లే భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లకు బలమైన పునాది పడిందన్నారు.

**త్రిమూర్తుల జన్మమాసంగా భావించాలి :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి, అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబునాయుడు జన్మదినాలతో కలిపి ఈ ఏప్రిల్ మాసం త్రిమూర్తుల జన్మమాసంగా అందరూ భావించాలని ఎమ్మెల్యే దగుమాటి పిలుపునిచ్చారు. ఈ ముగ్గురు మహానుభావుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కావలిలో జగ్జీవన్‌రామ్ స్మారకస్థూపాన్ని, భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనాన్నికూడా నిర్మిస్తామన్నారు. వీటితోపాటు లైబ్రరీని ఏర్పాటుచేసి జగ్జీవన్‌రామ్ జీవితచరిత్రను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమాల్లో కావలి ఆర్డీఓ సన్నివంశీకృష్ణ, తెలుగుదేశంపార్టీ పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, కండ్లగుంట మధుబాబునాయుడు, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, ఏగూరి చంద్రశేఖర్, దావులూరి దేవకుమార్, టిడిపి మహిళా పట్టణ అద్యక్షురాలు అర్షియాబేగం, పోతుగంటి శ్రీకాంత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో జెనెక్స్ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు , ఎప్రిల్ 5 ప్రభాతవార్త :** విద్య విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో నగరంలోని స్థానిక జెనెక్స్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు ప్రతిభ చూపారు.ఈ సందర్భంగా శనివారం స్థానిక కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వెంగళ్ రెడ్డి, డైరెక్టర్ కొండలరావు లు మాట్లాడుతూ, వివిధ కోర్సు ల లో తమ విద్యార్థులు సాధించిన ఫలితాల పట్ల తమకెంతో ఆనందంగా ఉందని అన్నారు.ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులను పుష్ప గుచ్ఛాలతోఅభినందించారు. ఈ విజయానికి కారకులైన అధ్యాపక బృందాన్ని కొనియాడారు.బియస్ సి విభాగంలో ఎస్. ఉమా మహేశ్వరి ఎస్ జి పిఏ 10/10 సాధించి యూనివర్సిటీ లో నే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.అదేవిధంగా బీబీయేలో డి శివపార్వతి 9.85, పి.లిఖిత 9.5తో ప్రథమ, ద్వితీయ స్థానాలలో సాధించారాని తెలిపారు. బిసియే విభాగంలో టి. హేమశ్రీ 9.75, నఫిసా తబుస్సం 9.5 సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారన్నారు. బైకామ్ విభాగంలో కె. జాహ్నవి 9.75 , షేక్. షాను 9.65 ,బి.మాధవి 9.6 సాధించి మొదటి మూడు స్థానాలలో నిలిచారని, ఇది తమాకెంతో గర్వకారణమన్నారు. అలాగే 123 మంది విద్యార్థులు 9.00 కన్నా ఎక్కువ ఎస్ జి పి ఏ సాధించడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ వెంకట్ , ప్రిన్సిపాల్ అనిల్ , అడ్మిన్ ప్రిన్సిపాల్ యేసురత్నం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెనెక్స్ లో పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్



**నెల్లూరు , ఎప్రిల్ 5 ప్రభాతవార్త** విద్య నగరం లో ని పార్థసారథి నగర్ లో వున్న జెనెక్స్ బి స్కూల్ లో శనివారం చెన్నై కి చెందిన ప్రముఖ ఐటి సంస్థ ఆల్ డిజి టెక్ లిమిటెడ్ పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో 75 మంది విద్యార్థులు పాల్గొనగా, గ్రూప్ డిస్కషన్, అసెస్మెంట్ టెస్ట్, మౌఖిక పరీక్షలు లు నిర్వహించి 38 మంది విద్యార్థులు ఉద్యోగాలకి ఎంపికైయ్యారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వెంగళ్ రెడ్డి, డైరెక్టర్ కొండలరావు ఎంపికైన విద్యార్థులను పుష్పగుచాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా శ్రీ వెంగళ్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికే కాలేజీ లో జరిగిన అనేక కంపెనీ డ్రైవ్స్ లో దాదాపు 240 కి పైగా జెనెక్స్ విద్యార్థులు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. జెనెక్స్ లో చేరిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమం లో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ తేజ , డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ అనిల్ , ప్లేస్మెంట్స్ హెడ్ చరణ్ తేజ, కళాశాల సిబంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం



**నెల్లూరు,ఏఫ్రిల్5 ప్రభాతవార్త-విద్య :** జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి,కోర్‌కమిటి సభ్యుడు గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో శనివారం బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని స్దానిక జగజ్జీవన్ రామ్ విగ్రానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు స్వాతంత్ర సమర యెధుడు, అణగారిని వర్గాల కోసం అహర్నిశలు పాటుపడిన బాబుజగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసంయువత పాటుపడాలన్నారు. వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన ఆయన దేశ అభివృద్దిలో ఎంతో కీలకంగా శ్రమించారన్నారు. సుమారు 30 సంవత్సరాల పాటూ మంత్రి వర్గంలో పనిచేసి కృషిచేశారని కొనియాడారు. రెండు సంవత్సరాల క్రితం సర్వేపల్లి నియోజకవర్గంలో అప్పుతీసుకుని తిరిగి ఇవ్వలేదన్న సాకుతో అణగారిన వర్గాలకు చెందిన మహిళలను వివస్త్రను చేసి దారుణంగా కొడట్టం సిగుగచేటన్నారు. అప్పట్టి వైకాపా సమాజంలో ఇటువంటి అనాగరిక కార్యక్రమాలుకొనసాగటం విచారకరమన్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో అణగారిన వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలు కూడా పేదలకు న్యాయం జరిగేలా చూడటమేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పాటుపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, పట్టన కార్యదర్శి హేమచంద్ర యాదవ్, నాయకులు నరహరి, శరవణ, పవన్, శ్రీను, నన్ను, ప్రకాష్, వాసిమ్, ఫిరోజ్, సయోద్‌తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజలందరి ఆరోగ్యమే జనతా వాకర్స్ అసోసియేషన్ లక్ష్యం"




**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రీన్ హోంరియల్ ఎస్టేట్ సంస్థ సహకారంతో స్థానిక చిల్డ్రన్స్‌పార్క్ నందు శనివారం ఉదయం 6 గంటల నుంచి 9గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. పైక్యాంపులో క్రీడాకా రులు వ్యాయామకారులు వాకర్స్ అందరూ పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది. పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లా డుతూ జనతావాకర్స్ అసోసియేషన్ మరియు గ్రీన్ హోమ్ రియల్ ఎస్టేట్స్ సంస్థ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు నందు 350 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయ మన్నారు. ప్రజలందరి ఆరోగ్యమే జనతా వాకర్స్ అసోసియేషన్ లక్ష్యమని తెలిపారు. అలాగే నగరం లోని 64 పార్కులలో రాబోవు రోజులలో వివిధ అనారోగ్యాలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు సైతం చేయిస్తామని వివరించారు. అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందచేస్తామని పేర్కొన్నారు.ఆరోగ్యానికి సంబంధించినటువంటి అవేర్నెస్ క్యాంపు లను, సేవా కార్యక్రమాలను తమ సంస్థ నిర్వహిస్తుందని తెలియజేశారు. జనతా వాకర్స్ సభ్యులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రీన్ హోం డైరెక్టర్ వెంపులూరు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తమ సమస్త సహకారంతో జనతా వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ముందు ముందు ఎన్నో సేవా కార్యక్రమాలను చేసే దానికి సహాయ సహకారాలు అందిస్తామని అలాగే చిల్డ్రన్స్ పార్కులో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతమైందని, అలాగే దీనికి సహకరించిన జనతా వాకర్స్ జిల్లా అసోసియేషన్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లూరు జిల్లాలో జనతా వాకర్స్ అసోసియేషన్ చేసే ప్రతి కార్యక్రమానికి గ్రీన్ హోం రియల్ ఎస్టేట్ సంస్థ మును ముందు కూడా ముందుండి సహాయ సహకారాలు అందిస్తు ందని, ప్రజలందరినీ ఆరోగ్యవంతులను చేసే పనిలో భాగంగా తాము కూడా భాగస్వాములు కావడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలియజేశారు. అలాగే క్యాంపులో పాల్గొన్న డాక్టర్స్ ఇతర వైద్య సిబ్బం దికి, చిల్డ్రన్స్ పార్క్ మున్సిపల్ సిబ్బందికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయల మధు, పోలిచెర్ల ఉదయ్ కుమార్, జిల్లా కార్యదర్శులు పైడి చరణ్ తేజ, తనుకు ముని బాబు ,ప్రద్యుమ్నారెడ్డి సభ్యులు జొన్నలగడ్డ అవినాష్ నాయుడు, సుబ్బరాజు, మెపూరు శ్రీనివాసులు, జంపానీ వంశీ గౌడ్, బండ్ల ప్రసాద్ గౌడ్ , వేనేటి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు.కమీషనర్ బాలకృష్ణ బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరిం చుకున్నారు. ఈకార్యక్రమంలో నగర పంచాయితీ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గోన్నారు.

## శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ బుచ్చిలో ఒక బ్రాండ్





**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పరిసరప్రాంతాలలో శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ బుచ్చిలో ఒక బ్రాండ్అని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రశంసించారు. శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ వార్షికోత్సవం పురస్కరించుకొని ముఖ్య అతిధిగా పాల్గోన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ స్థాపించి 32 సంవత్సరాలు అయింది. ఈ పాఠశాలలో ఎంతో విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లారని ఆయన ప్రశంసించారు. పాఠశాల కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి సార్ విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఆయనదొక ప్రత్యేక శైలి అని అన్నారు.తల్లిదండ్రులు విద్యార్థులను బాగా చదివించి వారిని ఉన్నత శిఖరాలు అదిరోహించేలా చేయాలని కోరారు.అనంతరం రాష్ట్ర అపస్మా నాయకులు నేతాజి సుబ్బారెడ్డి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌కి ఒక గుర్తింపు ఉందని అన్నారు.అలాగే జిల్లా అపస్మానాయకులు నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు ప్రతి విద్యార్థి మూడు అంశాలు తెలుసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా అన్నదాత మణి ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా అతిధులైన ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డిని, నేతాజి సుబ్బారెడ్డి, నేలనూతల శ్రీదర్, అన్నదాత మణిలను శాలువా కప్పి మొక్కలు అందజేసి ఘనంగా సన్మానించారు.

## వృద్ధులకు చీరలు పంపిణితోపాటు అన్నదానం




**కావలిరూర్, ఏప్రిల్05 ప్రభాతవార్త :** నెల్లూరు నివాసులు కీర్తిశేషులు కె.సోమరాజు 25వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు, కోడళ్లు నెల్లూరులో ఉంటున్న కె.శ్రీనివాసరావు, ఎస్‌సి.లలిత, ఢిల్లీలో నివాసముంటున్న కె.కనకారావు, విజయలక్ష్మిలు కావలి తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో 30 మంది నిరుపేద వృద్ధులకు చీరలు పంపిణితోపాటు అన్నదానం కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకురాలు జార్జినా పాల్గొని మాట్లాడారు. నేటి దాతలు సంయుక్త సేవాసంస్థ సభ్యులైనటువంటి శ్రీనివాసరావు, కనకారావులు వారి తల్లి సోమరాజు జ్ఞాపకార్ధంగా పేదలకు చీరలు పంపిణి, భోజనం పెట్టడం సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియచేశారు. సోమరాజు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తున్న ఆటోడ్రైవర్, సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్రను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్గీయ కె.సోమరాజు కుటుంబసభ్యులు స్టెల్లా, సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

## అజాన పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆర్థిక సహాయం



**కలిగిరి, ఏప్రిల్05 ప్రభాతవార్త :** కలిగిరి మండలం ఎరుకలరెడ్డిపాలెం తెలుగుదేశంపార్టీ నాయకులు షేక్.ఖాజామస్తాన్, నూర్జహాన్ దంపతుల ఏకైక కుమార్తె అజాన అజయ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రాత్రి భారీకేక్‌ను కట్‌చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని ఆమె తండ్రి షేక్. ఖాజామస్తాన్ ఎరుకలరెడ్డిపాలెం గ్రామంలో పలువురు నిరుపేదలకు, దివ్యాంగులకు భారీస్థాయిలో ఆర్థికసహాయం చేసి అందరి ప్రశంసలు పొందడం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకల ముందురోజు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతులమీదుగా ఖాజా మస్తాన్ ఆధ్వర్యంలో నూర్జహాన్ వాటర్‌ప్లాంట్‌ను, శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ శంకుస్థాపన, పలువురు పేదలకు, పేదవిద్యార్థులకు ఆర్థికసహాయం, పలు సేవాకార్యక్రమాలు ఉదయగిరి నియోజకవర్గంలో, కావలి నియోజకవర్గంలో చేపట్టడంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభినందించి ఖాజామస్తాన్‌ను ఆదర్శంగా తీసుకుని జన్మభూమి రుణం తీర్చుకోవాలని కోరడం జరిగింది. గతంలో ఖాజామస్తాన్ మనుమడు అజాన అజయ్‌ల కుమారుడు అజ్లాన్ పుట్టినరోజు సందర్భంగా కూడా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని ఆహ్వానించి ఆయన చేతులమీదుగా అనేక సేవాకార్యక్రమాలు చేపట్టి అందరి ప్రశంసలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఖాజామస్తాన్ మాట్లాడారు. జన్మభూమి రుణం తీర్చుకోవడానికి ఇలాంటి సేవాకార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా ఇలాంటి సేవాకార్యక్రమాలు ఎన్నోచేస్తూ జన్మభూమి రుణం తీర్చుకుంటానని తెలియచేశారు.

## మస్తాన్‌ను సత్కరించిన అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవాసంస్థ



**కావలిరూరల్, ఏప్రిల్05 ప్రభాతవార్త ;** మాజీ కౌన్సిలర్, టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర మైనారిటిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్.మస్తాన్‌ను భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమర యోధులు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణంలోని డాక్టర్ ప్రభాకర్‌నాయుడు వైద్యశాలనందు ప్రజావైద్యులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు చేతులమీదుగా దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. నాకు అత్యంత సన్నిహితులు, శ్రేయోభిలాషి అయిన సీనియర్ పాత్రికేయులు షేక్.మస్తాన్ సేవలను గుర్తించి అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో పేద దళిత కుటుంబంలో పుట్టి దళితహక్కుల సాధనకోసం అవిరామంగా కృషిచేసిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నా చేతులతో సత్కరించడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. షేక్.మస్తాన్ మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళితులకు హక్కులు కల్పిస్తే వాటిని చట్టరూపంలో అమలుచేయడానికి కృషిచేసిన దేశం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్‌రావు అని ఆయన జయంతి సందర్భంగా సత్కరించడం సంతోషంగా ఉందని తెలియచేశారు. అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవాసంస్థ బాధ్యులు డాక్టర్ ఎస్.బాబురావు, నున్నా మురళిలు మాట్లాడారు. రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా దేశానికి సేవలు అందించిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్‌రావు అని ఆయన జయంతి సందర్భంగా అనేక తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక సభ్యులు, రాష్ట్ర మాజీ ఉర్దూ అకాడమిక్ డైరక్టర్‌గా అనేక పదవులు నిర్వహించి సేవలందించిన షేక్.మస్తాన్‌ను మా సంస్థ ద్వారా వైద్యో నారాయ ణోహరి అన్నదానికి నిలువెత్తు దర్పణం అయిన డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు చేతులమీదుగా సత్కరిం చడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, వైద్యశాల పిఆర్‌ఓ అక్కిలిగుంట ఆనంద్, వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవన్‌లో జగజ్జీవన్‌రామ్ జయంతి



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త - వైద్యం :** విద్యుత్ భవన్‌లో డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ దాంద్వా గ్రామంలో జన్మించారని ఆయన బాల్యంలో సహచర విద్యార్థులు వారిపై వివక్ష చూపించారని దానికి వ్యతిరేకంగా వారు పోరాడారని తెలిపారు. ఆనాడు ఆయన పడిన కష్టాలు, బాధలు వర్ణణాతీతమని స్వశక్తిపై చదువుకొని కోల్‌కత్తా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పట్టా సంపాదించారని అనేక సామాజిక పోరాటాలలో ప్రధాన పాత్ర పోషించారని తెలియజేశారు. స్వాతంత్ర్యం అనంతరం 50 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యునిగా 33 సంవత్సరాలు పాటు మంత్రిగా అనేక శాఖలను నిర్వహించిన ఘనత ఆయనదే అని తెలిపారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి నేతృత్వం వహించారని తెలియజేశారు. ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు పాకిస్థాన్ పై యుద్ధంలో మన దేశం ఘన విజయం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యఘర్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి, బాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్ లక్ష్మీ నారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్, పర్సనల్ ఆఫీసర్ సురేష్, ఇతర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## బాబుజగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం :** భారత మాజీ ఉప ప్రధాని, సంఘ సంస్కర్త డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం నెల్లూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న వేదాయపాలెం ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. నగరంలోని వేదయపాలెంలో గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, మాజీ శాసనమండలి సభ్యుడు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని, సామాజిక న్యాయం కోసం జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయకులు జన్ని రమణయ్య, మాతంగి కృష్ణ, రవి రాఘవేంద్ర, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన డీఎంహెచ్‌ఓ



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిణి వంగల సుజాత ఛాంబర్‌లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి డీఎంహెచ్‌ఓ సుజాత పూలమాల వేసి నివాళులర్పించారు. సుజాత మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ భారత దేశానికి చేసిన సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌ఏటీఓ డాక్టర్ ఖాదర్ వలి, డీఐఓ ఉమా మహేశ్వరి, డీఎంఓ హుస్సేనమ్మ, డెమో కనకరత్నం, డీఎస్‌ఓ డాక్టర్ భాస్కర్, ఏవో నిశాంత్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు.

## బాబు జగ్జీవన్‌రాంకి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే



**బుచ్చి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** బాబు జగ్జీవన్‌రం జయంతి పురస్కరించుకొని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు భారతస్వాతంత్ర సమరంలో ఆయన చేసిన త్యాగాలు అమూల్యమన్నారు. కేంద్ర మంత్రిగా వివిధ హోదాలలో ఆయన దేశానికి ఎనలేని సేవ లు అందించారని అన్నారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా,కమీషనర్ బాలకృష్ణా,వైస్ చైర్‌ప ర్సన్ పఠాన్ నస్రీన్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు రహమత్, తాళ్ళ వైష్ణవి, మండల పార్టీ అద్యక్షులు ఎం.శి శేషయ్య, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం,జిల్లా రైతు సంఘం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు , టంగుటూరు మల్లికార్జు నరెడ్డి ,సూరా శ్రీనివాసులురెడ్డి.,అందె ప్రత్యూషా, కత్తి నాగరాజు, కౌన్సిలర్ శ్రీదేవి, మైనార్టీనాయకురాలు ఫర్వీనా, మైనార్టీనాయకులు షబ్బీర్, అక్తర్,సర్దార్, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, తాళ్ళ నరసింహస్వామి, కె.హరిరెడ్డి, షేక్.సుభహాన్‌సచివాల సిబ్బంది, విఆర్‌ఒలు, నాయకులు పాల్గోన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతం




**వింజమూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ ఎనగనూరి మోహన్‌రెడ్డి అధ్యక్షతన ప్రశాంతంగా ముగిసింది. ముందుగా డాక్టర్ బాబుజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సేవా తత్పరుడైన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని నిర్మాణాన్ని సభ ముందుంచారు. మెజార్టీ సభ్యులు తీర్మాణాన్ని ఆమోదించారు. అనంతరం మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను నివేదించారు. ముఖ్యంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న గృహ నిర్మాణలలోనూ త్వరితగతిన లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ తెలిపారు. రెవెన్యూ కార్యాలయం నుండి దరఖాస్తు చేసుకున్న వారికి పొజిషన్ సర్టిఫికేట్స్ మంజూరు కాగానే ఇంటి నిర్మాణ పనులు చేపడతామని ఇన్‌ఛార్జ్ డీఈ ఫిరాన్ పేర్కొన్నారు. అలాగే పంచాయతీ రాజ్ ఏఈ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన మినీ గోకులాలు సీసీ రోడ్లు అభివృద్ధి పనులను వివరించారు. మండలంలోని మరిన్ని చోట్ల సీసీ రోడ్ల నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్దం చేస్తామని తెలిపారు. అవసరమైన చోట రోడ్లు కావాలని కోరితే పరిశీలించి ప్రజలకు ఉపయోగకరమైతే రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి సభ ప్రారంభంలోనే మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులు సమావేశానికి ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. అనంతరం సభ నుంచి వెళ్లిపోయారు. అలాగే మండల ఉపాధ్యక్షులు అనంగి రమణయ్య మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం మంజూరు చేయాలని కోరారు. అలాగే పలువురు తమ పరిధిలో సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, మండల ఉపాధ్యక్షుడు అనంగి రమణయ్య, పల్లాల కొండారెడ్డి, వనిపెంట హైమావతి, ఏకసిరి భవాని, దేగవంశీ, గవ్వల మల్లిఖర్జున, పల్లా పురుషొత్తం, సాదం మౌనిక, కాటం ప్రసన్న, సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

## జగజ్జీవన్ రావు జయంతి వేడుకలకు పిలుపుకు నోచుకోని డివిఎంసి సభ్యులు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను అవమానించిన జిల్లా సంఘీక సంక్షేమ శాఖ అధికారులు అని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మురళి కృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. కానీ జిల్లా అధికారులు డివిఎంసి సభ్యులకు ఎటువంటి ఆహ్వానం పంపలేదు. దేనిని తీవ్రంగా కడిస్తున్నామని జిల్లా కలెక్టర్ దేనిపై సమగ్ర విచారణ జరపాలి. సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు యు.మురళి కృష్ణ యాదవ్, కలెక్టర్ కార్యాలయంలో ఆవేదన వ్యక్తం చేశారు.

## సంగం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం






**సంగం ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** సంగం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసి బస్సును సిమెంట్ లారీ ఢీకొట్టడం జరిగింది.ఆర్టీసి బస్సులో ఉన్న సుమారు 10 మందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను సంగం పిహెచ్‌సికి తరలించారు. సిమెంట్ ట్యాంకర్ మితిమీరిన వేగంతో వచ్చి ఆర్టీసి బస్సును ఢీకొట్టినట్లు క్షతగాత్రులు తెలిపారు. చాలా సార్లు ఈ సెంటర్‌లో ప్రమాదాలు జరుగుతున్నాయి. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించి ఇక్కడ బ్రిడ్జి కట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎక్కడున్నావ్.. ఏమైనావ్

**- ఉన్నావా.. ఊడయించావా, ఆదరనన్నావ్.. అరెస్టులకు బెదరనన్నావ్**
**- ఉన్నావా ఇతర దేశాలకు చెక్కేశావా - దుబాయ్‌లో దాక్కున్నావ్ నిజమేనా**



**నెల్లూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త -వైద్యం :** కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎక్కడ దాక్కున్నావ్ ఏమైపోయావు తెలియడం లేదు అంటూ ఆయన ఆచూకీ తెలియజేయాలంటూ తెలుగుదేశం పార్టీ నేతలు ప్రజలను కోరారు. శనివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్, గాలి రామకృష్ణారెడ్డిలు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెలరేగిపోయారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పంచభూతాలను దోచేశారు. పొదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్‌లో జరిగిన అక్రమ మైనింగ్‌ను అప్పటి ప్రతిపక్ష నాయుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మీడియా సాక్షిగా ప్రజల ముందుపెట్టారని వెల్లడించారు. మైనింగ్‌లో భాగంగా భారీ ఎత్తున పేలుడు పదార్ధాలతో చేసిన బ్లాస్టింగ్‌లతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నామని గిరిజనులు వేడుకున్నా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. అమాయక గిరిజనుల ప్రాణాలను పణంగా పెట్టి మైనింగ్ కొనసాగించారని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై తమ ప్రతాపం చూపించారని విమర్శించారు. సోమిరెడ్డి మైన్ సందర్శించనప్పుడు రిగ్ బ్లాస్టింగ్ మిషన్, ప్రొక్లెయిన్‌లు, డంపర్లు పేలుడు పదార్థాలు వెలుగుజూశాయని పేర్కొన్నారు. కాకాణి ఆధ్వర్యంలో జరిగిన వేలాది టన్నుల క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ పై అధికారులు చేసిన ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారన్నారు. మొన్నటి దాకా కేసులను ఎదుర్కొంటానని కాకాణి గోవర్ధన్‌రెడ్డి జబ్బలు చరిచాడు. ప్రెస్ మీట్లు పెట్టి రోజుకో రీతిలో రెచ్చిపోయా దన్నారు. సింహపురి సింహాన్ని అన్ని ప్రగల్బాలు పలికాడు. తీరా పోలీసులు నోటీసులు ఇవ్వగానే పత్తాలేకుండా పారిపోయాడని ఎద్దేవం చేశారు. నోటీసుకే బెదిరిపోయిన కాకాణి వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఆ పార్టీ కార్యకర్తలకు ఏం సమాధానం చెబుతాడు. ఏం భరోసా కల్పిస్తాడని తెలియజేయాలన్నారు. అసలు దేశంలో ఉన్నాడా. విదేశాలకు పారిపోయాడో అర్థం కావడం లేదు అన్నాడు. హాంకాంగ్, సింగపూర్‌లాంటి దేశాల్లో దాక్కున్నాడా, నెల్లూరులో ఒకఫోటో పెడతాడు, హైదరాబాద్‌లో మరో ఫోటో పెడతాడని చెప్పారు. చిక్కడు దొరకడులా మాయమైపోతాడు కలుగులో ఎలుక దాక్కున్నట్లు దాక్కుని అప్పుడప్పుడు బయటకు వచ్చి వాట్సప్‌లోతొంగి చూచిపోతున్నాడు. ఫోటోలు మార్ఫింగ్ చేసి తలకాయలు మార్చడం కాకాణికి మొదటి నుంచి అలవాటే.. ఇప్పుడు అదే అలవాటును కొనసాగిస్తున్నాట్టున్నాడని తెలిపారు. ఒక రాజకీయ నాయకుడిగా ప్రజల్లో చెలామణి ఆవాలంటే వెంటనే పోలీసుల ఎదుట లొంగి పోయి కేసులను న్యాయబద్దంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. కాకాణి వెంటనే కలుగులో నుంచి బయ టకు రాకపోతే పోలీసులు నాదస్వరం ఊదైనా బయటకు తేవడం ఖాయమని ఇదే మా వ్యక్తం చేశారు. అధికార ంలో ఉన్నప్పుడు లెక్కకు మించి పాపాలు చేసి ఇప్పుఉ దాక్కోవడం నాయకుడి లక్షణం కాదని కాకాణి గుర్తుంచుకోవాలని, కరోనా ప్యాలెస్‌లో ఖాళీగా కూర్చుని నిత్యం ప్రెస్ మీట్లు పెడతాడని, పిట్టలదొర మాదిరిగా నోటికొచ్చినట్లుగా అనర్గళంగా మాట్లాడుతాడు. ఇప్పుడేమో పోలీసులు నోటీసులివ్వగానే తుస్సు మన్నాడని ఎద్దేవ చేశారు. కాకాణి ప్రగల్బాలు విన్న ప్రజలు ఇప్పుడు ఆయన పారిపోవడం చూసి నవ్వుకుం టున్నారన్నారు. రాష్ట్రంలో విలువలు లేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది కాకాణి గోవర్ధన్‌రెడ్డి తర్వాతే సర్వేపల్లి నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా కాకాణి హయాంలో అనేక నేరాలు ఘోరాలు జరిగాయని వారు వివరించారు. అధికార అహంకారంతో చెలరేగిపోయాడని వెల్లడించారు. అక్రమ కేసులు, ఆస్తుల విధ్వంసంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు. ఇప్పుడేమో ఒక్క కేసుకే మాయ మైపోయాడు. వరదాపురం రుస్తుం మైన్‌లో అక్రమ మైనింగ్ జరగకుండానే సోమిరెడ్డి సత్యాగ్రహం చేశారా గుమ్మడికాయల దొంగలు ఎవరంటే వైసీపీ నాయకులు భుజాలు తడుముకుంటున్నారని వారు ఆరోపి ంచారు. మగోడిని, మొనగాణ్ణి అనే బీరాలు పలికే కాకాణి ఇలా పారిపోతాడని మేం అనుకోలేద న్నారు. వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజనకవర్గంలో కాకాణి కి తెలియకుండా చీమైనా కుట్టే పరిస్థితి లేదు. అలాంటిది అక్రమ మైనింగ్ విషయం ఆయనకు తెలియదనడం హాస్యాస్పదమన్నారు.

## ఇద్దరు గొలుసు దొంగల అరెస్టు

**- 48 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 5, ప్రభాత వార్త :** ఒంటరిగా నడిచి వెళ్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు దొంగిలించిన ఇద్దరు నిందితులను బాలాజీ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 48 గ్రాముల బంగారు చైను, కాసులు గుండ్లు స్వాధీనం చేసుకున్నారు. బాలాజీ నగర్ పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... స్థానిక బాలాజీ నగర్‌కు చెందిన చీదెళ్ళ అనురాధ అనే మహిళ గత నెల 31వ తేదీ రాత్రి తన ఇంటికి నడిచి వెళ్తున్న క్రమంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ పై వచ్చి ఆమె మెడలోని బంగారు గొలుసును తెంపుకు వెళ్లారు. వెంటనే బాధిత మహిళ బాలాజీ నగర్ పోలీసులను ఆశ్రయించారు. ఇటీవల కాలంలో తగ్గుముఖం పట్టిన గొలుసు దొంగతనాలు తిరిగి జరగడంతో ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బాలాజీ నగర్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నగర డి.ఎస్.పి సింధుప్రియ పర్యవేక్షణలో, సీఐ సాంబశివరావు తన సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో శనివారం ఎన్టీఆర్ నగర్ సమీపంలో జాతీయ రహదారి వద్ద తచ్చాడుతున్న నెల్లూరు డైకస్ రోడ్డు ప్రాంతానికి చెందిన గటం సింహాద్రి, కాకి విజయ్ బాబులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 1,08,000 విలువ చేసే బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకు న్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన బాలాజీ నగర్ సిఐ కే. సాంబశివరావు, ఎస్పై విజయ్ శ్రీనివాస్, హెచ్ సిలు కేవీ సుధాకర్, జయరామయ్య, శివకుమార్, కానిస్టేబుళ్లు శ్రీహరి, తిరుపతి, శివప్రసాద్, సాయి కిషోర్‌లను డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

## మహాలక్ష్మమ్మ ఆలయంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఉగాది పండుగ వారోత్స వాల్లో భాగంగా నెల్లూరు 44 వ డివిజన్ చాకలి వీధిలోని మహాలక్ష్మమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 44 వ డివిజన్ కార్పొరేటర్ నీలి రాఘవరావుతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, వైసిపి నాయకులు బాలకృష్ణారెడ్డి, మీరా, షఫీ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్సా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షునిగా కర్తం ప్రతాప్‌రెడ్డి ఏకగ్రీవ ఎంపిక**



**నెల్లూరు,ఏప్రిల్5 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక బాలాజీనగర్ లోని వికాస్ ఇంగ్ల్లిషుమీడియం పాఠశాలలో అప్సా జిల్లా కార్య వర్గ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భం గా నెల్లూరుజిల్లా నూతన అప్సా కమిటీని ఎంపిక చేవారు. అప్సాజిల్ల అధ్యక్షులుగా వికాస్ విద్యా సంస్థల అధినేత కర్తం ప్రతాప్‌రెడ్డి ని ఏకగ్రీ వంగాఎంపిక చేశారు.అలాగే గౌవర అధ్యక్షులుగా చాట్ల నరసింహారావు, గౌరవ సలహాదారులుగా పిఎల్ కాంతారావు, ఏపి బాలాజీ, షేక్. షంషుదీన్‌లు ఎంపికైయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం.వెంకటేశ్వర్లు రెడ్డి, వై.సుదాకర్, ప్రదాన కార్యదర్శిగా వై.నందకిషోర్, కార్యదర్శిగా పి.పద్మజరెడ్డి, కోశాధికారిగా సయ్యద్ అలీ అహ్మద్, సహాయ కార్యదర్శులుగా జి.శ్రీహరిబాబు, బి.సుకుమార్‌లు ఎంపిక కాగా నిర్వహణ కార్యదర్శిగా వెంకటేశ్వర్‌రెడ్డి, ఈసీ సభ్యులుగా కంచిభాస్కర్, కే.శ్రీనివాస్,మహేంద్ర, జి.జగదీష్, ఎస్కే సిద్దిక్‌లు ఎంపికైయ్యారు. అలాగే నెల్లూరు నగర కమిటీ గౌరవ అధ్యక్షులుగా వై.రమణకుమార్, అధ్యక్షులుగా ఎన్‌వి.సుబయ్యలు ఎంపికైయ్యారు. సలహాదారులుగా మల్లికార్జునరావు, శివపురం సురేష్, ఉపాధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి, సిహెచ్.శ్రీనివాస్‌లు ఎంపికైయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా పి.కొండారెడ్డి, కార్యదర్శిగా ఆవుల శ్రీనివాసులు, కోశాధికారిగా చాట్ల రాజేష్‌లు ఎంపికైయ్యారు. సంయుక్త కార్యదర్శిగా ఎస్‌కె.మస్తాన్, టి. విజయ్‌లు ఎంపిక కాగా నిర్వహణ కార్యదర్శిగా కే.బాస్కర్‌రావు, ఈసీ సభ్యులుగా మోహన్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, వై.అజిత్‌బాబు, రఘురాంరెడ్డి, ఇమ్రాన్, దినకర్, ఎంపిక కాగా ఉదయగిరి అధ్యక్షులుగా వై.బ్రహ్మానంద రెడ్డిలు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా అప్సా జిల్లా అధ్యక్షులు ప్రతాపరెడ్డి పట్లాడుతు పాఠశాలల సమస్యల సాధనకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, పాఠశాలల కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



**విడవలూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త దివంగత మాజీ ప్రధాన బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమం లోనూ స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలందించారన్నారు. మహనీయుడు చేసిన సేవలను స్మరించుకున్నారు. గొప్ప రాజకీయవేతగా సామాజిక సమన్వత్వం కోసం జీవితకాలం పోరాటం చేసి సంస్కరణ శిలగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దర్శనికుడు అని కొనియాడారు. అంతకుముందు బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


శ్రీరామ నవమి శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ
నెల్లూరు నగరం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా
చంద్రబాబు నాయుడు గారికి
రాష్ట్ర మునిసిపల్ మరియు
పట్టణాభివృద్ధి శాఖా మాత్యులు,
నెల్లూరు నగర శాసన సభ్యులు
గౌ॥ శ్రీ పొంగూరు
నారాయణ గారికి
నెల్లూరు నగర ప్రజలకు,
టిడిపి నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
నెల్లూరు నగర శాసన సభ్యుల అభిమానులు